


మినీ

# సెంట్రీ మిస్టేక్

'ప్రకాష్'

అల వైకుంఠపురంలో....ఆ మూల సౌధంలో వున్నట్లు... అన్సారీ పార్కులో ఆ మూలచెట్లుదట్టంగా పెరిగిన పొదలమాటున భయంకరమైన తన్మయత్వంలో అల్లుకుపోయిన ఓ అమ్మాయిని, అబ్బాయిని "ఎక్సరే" కళ్ళతో చూశాడు కానిస్టేబుల్ అప్పలకొండ.

మరు క్షణం ఆ యువకుడు ఠెలను కొట్టిన బంతిలా పొదలపై నుండి దూకి పారిపోయాడు. ఆ అమ్మాయి దొరికిపోయింది. కానిస్టేబుల్ అప్పలకొండ దుశ్శాసనుడి లెవెల్లో నవ్వి "పద పోలీస్ స్టేషన్‌కి" అన్నాడు.

అప్పల కొండ, ఆ అమ్మాయిని పోలీస్ స్టేషన్‌లో యస్సై ముందు నిలబెట్టి విషయం చెప్పాడు. యస్సై ఏకనాధం ఆమెను నఖశిఖ పర్యంతంచూసి "ఏవే......చిత్ర కార్తె కాదే.... షేడ్ ఎక్కటానికి" అన్నాడు.

అప్పలకొండికసుక్కునవ్వాడు.

ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి. పెదవులు బిగించి ఫన్నీయు "గివ్ రెస్పెక్ట్ టేక్ రెస్పెక్ట్" అంది కటువుగా.

యీసారి యిస్సై టక్కున నవ్వాడు "నీ యమ్మ పార్కులో ప్రయివేటుగా—పండుకునే దానికూడా పౌరుష మెనేటే నాకు తిక్కరేగిందంటే లాకప్‌లో పెట్టి లాఠీ....చేస్తాను" అన్నాడు

"మి....స్ట....ర్....యస్సై.... జాగ్రత్తగామాట్లాడు. పార్కులో కాకపోతే పబ్లిక్ రోడ్డుమీద .... కుంటాను నీకెందుకు" అంది.

యస్సై కాస్త ఖంగుతిన్నాడు. అప్పలకొండ ముఖంలో కచూశాడు "పోలీస్‌స్టేషన్‌లో యింత గట్టిగా మాట్లాడతం దేటి" నెమ్మదిగా అడిగాడు.

అంతలో బయట ఆటో ఆగింది. ఆటోలోనుండి దొర్లి పడ్డ ముత్యంలా ఒక యువతి దిగింది. పాలిస్టర్ చీర, స్లీవ్‌లెస్ రవికలో ట్రిమ్‌గా వుంది.

ఆమె నెమ్మదిగా సెంట్రీని పిలిచి రహస్యంగా చెప్పింది. లోపలకు చూసిన సెంట్రీ ముఖం పాలిపోయింది. అప్పలకొండను రమ్మని సైగచేశాడు. సెంట్రీ చెప్పిన మాటవిన్న అప్పలకొండ అదిరి పోయాడు.

అప్పలకొండకాళ్ళు వణికాయ్. శరీరం చెమట్లు పట్టేసింది. యస్సైని పక్కకు రమ్మని సైగ చేశాడు. యస్సై అప్పలకొండ మూతి దగ్గర చెవిపెట్టాడు.

అప్పలకొండమాట వినటంతో చిత్తైన టన్నులాయి పడ్తట్టు యుంది.

"నీకెవడ్రా పోలీస్ వుద్యోగం యిచ్చిన లంజాకొడుకు" యస్సై కసిగా అన్నాడు "యిచ్చినోడు చచ్చాడండి" అన్నాడు పరుషముఖంలో అప్పలకొండ.

యస్సై తనముందున్న యువతిని సమీపించి "కూర్చోండమ్మా. మా కానిస్టేబుల్ ఎధవ అంటే... ఏంటో అనుకున్నా"

'యిప్పుడేమనుకుంటున్నారు' అందా యువతి.

"భలే... మీరు యస్.పి.గారి రెండో అమ్మాయటగా నాకు తెలుసులేమ్మాయ్..మీరు లక్నోలో చదువుతున్నారనుకుంటాను'రేయ్ అమ్మాయిగారికి డ్రింక్ తీసుకు రండి...." అంటూ వినయవిధేయతలు ప్రదర్శిస్తున్నాడు.

'అవసరంలేదు....మా నాన్న

గారు వస్తారు....

"భలేవారేమీరు ఈ మాత్రనికే నాన్నగారెందుకమ్మా....అయినా ఎక్కడా చోటు దొరకనట్టు పార్కులో ఏమిటమ్మా.... నీకు అవసరమయితే ఏ.సి. లాడ్జి మాట్లాడతాను"

డ్రింక్ అందించాడు అప్పలకొండ. "నువు అవతలకిపో వు.." అనడంతో అప్పలకొండ అవతలకు వెళ్ళాడు.

మా పోలీసులు ఒట్టివెధవలు.. మీకు తెలియందేముంది.... కారు పిలిపిస్తాను....వెళుదురు.... అమ్మ యిక్కడ జరిగింది నాన్నగారికి చెప్పకండి.. మా బతుకులు మూడతాయ్." యస్సై దిగులుగా అన్నాడు.

"వద్దులెండి ఆటోలో వెళతాను" అంటూ అమె, అమెతో వచ్చిన యువతి ఆటోలో వెళ్ళిపోయారు.

'బ్రతుకు జీవుడా' అనుకున్నాడు యస్సై, కానిస్టేబుల్ అప్పలకొండ.

అయితే తరువాత తెలిసిన విషయం ఏమంటే యస్.పి.గారికి ఆడపిల్లలే లేరని.... 'పిటి' *